క్లుప్తంగా

చలివేంద్రం ఏర్పాటు



మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: వేసవి నేపథ్యంలో స్థానిక బనగానపల్లె చౌరస్తాలో కార్పెంటర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆ యూనియన్ అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు. చలివేంద్రం ప్రారంభం రోజున ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు వలి, రమేష్, రమణయ్య, సుబ్రహ్మణ్యం, దస్తగిరి, రఫీ, రంగయ్య, మునీర్, మహబూబ్‌బాషా, కుమార్, ఉదయ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి

డోన్ : ప్రతిఒక్కరూ వ్యక్తిగతంతోపాటు పరిసరాల శుభ్రత పాటించాలని, వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పారవేసే ఇంటి యజమానులకు జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం హెచ్చరించారు. పట్టణంలోని 32వ వార్డులో బుధవారం డీఈ రసూల్, ఏఈ సురేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషాలతో కలిసి ఆయన స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గాంధీ నగర్, శ్రీనివాసనగర్‌లలో స్థానికులు చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారవేయడం మూలంగా అపరిశుభ్ర వాతావరణం నెలకొందని అసహనం వ్యక్తం చేసిన కమిషనర్ వెంటనే సిబ్బందితో తొలగించాలని శానిటరీ విభాగం అధికారిని ఆదేశించారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

డోన్ : ప్రతిఒక్కరూ పరమత సహనం అలవరుచుకొని పరస్పరం గౌరవించుకోవాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి అన్నారు. స్థానిక క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వాక్ విత్ జీసెస్ ర్యాలీ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈనెల 30న జరిగే ఈ వాక్ విత్ జీసెస్ ర్యాలీ కార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొని విజయవంతం చేయాలని అర్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టుప్రసాద్, పట్టణ అధ్యక్షుడు రాజవర్దన్, కౌన్సిలర్లు మల్లికార్జునరెడ్డి, రైల్వే నాగేంద్ర, నాయకులు మల్యాల శ్రీనివాసరెడ్డి, క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు ఆదాం, ఉపాధ్యక్షుడు ప్రవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జాన్సన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పాముల జీవన విధానంపై అవగాహన

బనగానపల్లె రూరల్ : స్థానిక ప్రభుత్వ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు పాముల జీవన విధానంపై అవగాహన కల్పించారు. ఈజీడబ్ల్యూఎస్ వెల్ఫేర్ సొసైటీకి చెందిన స్నేక్ రిస్క్యూయర్ మహమ్మద్ ఇద్రుస్‌ఖాన్ పాముల జీవన విధానం, పర్యావరణం, వ్యవసాయంలో వాటి ప్రాముఖ్యత, పాముకాటుకు గురైనప్పుడు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ సుబ్బయ్య, బీట్ ఆఫీసర్లు సురేంద్రనాయుడు, షహన్‌షావలి, జయమ్మ పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై కారు బోల్తా

డోన్ రూరల్ : మండల పరిధిలోని ఓబులాపురం గ్రామం సమీపాన 44వ జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సత్యసాయి జిల్లా, గోరంట్లకు చెందిన దంపతులు ప్రసాద్, మాధవి గాయాలకు గురయ్యారు. కారు అదుపు తప్పి బోల్తా పడడంతో అటుగా వెళ్తున్న డాక్టర్ వెంకటరమణ వెంటనే స్పందించారు. కారులో ఇరుక్కుపోయిన ఇద్దరిని బయటికి తీసి కారులో డోన్‌లోని తన ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. అదేవిధంగా బంధువులకు సమాచారం అందజేశారు.

మంచినీటి పథకం వద్ద మంటలు

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లెలో ప్రజలకు తాగునీటి సౌకర్యం అందించే మంచినీటి పథకం వద్ద కంపచెట్లకు బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. మదనంతపురం సమీపంలో బోర్లు వేసి పైపులైన్ సాయంతో ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు నీటి సరఫరా చేస్తున్నారు. మోటార్‌కు చెందిన విద్యుత్ తీగ పూర్తిగా కాలిపోయింది. మంటలు విస్తరించే సమయంలో అటుగా ప్రయాణించే వ్యక్తులు గుర్తించి వాటర్‌మెన్‌కు సమాచారం అందించడంతో గ్రామస్తుల సహకారంతో అక్కడికి చేరుకొని స్టార్టర్, మోటార్లకు మంటలు వ్యాపించకుండా కట్టడి చేశారు. గుర్తుతెలియని వ్యక్తుల చర్యతో గ్రామంలో నీటి సరఫరాకు అటంకం ఏర్పడింది.

కోలుకోలేక వ్యక్తి మృతి

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన షేక్ మదన్‌షావలి (30) కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మృతి చెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ మాసుం వలి తెలిపారు. మదన్‌షావలి ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. 24న మద్దిలేటి స్వామి ముఖద్వారం వద్ద ఆటో అదుపుతప్పడంతో మదన్‌షావలీకి తీవ్ర గాయాలయ్యాయి. కర్నూలు ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

పేదల అభ్యున్నతే వైఎస్సార్‌సీపీ ధ్యేయం





మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన గోర్లగుట్ట గ్రామస్తులు, వైఎస్సార్‌సీపీలో చేరిన బేగరిపేట కాలనీవాసులు

- వైఎస్సార్‌సీపీని మరోమారు ఆశీర్వదించండి
- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

బేతంచెర్ల: పేదల అభ్యున్నతే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేశారని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని గోర్లగుట్ట గ్రామానికి చెందిన 100 మంది, బేతంచెర్ల పట్టణంలో బేగరిపేట కాలనీకి చెందిన 120 మంది టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో మంత్రి బుగ్గన సమక్షంలో చేరారు. గోర్లగుట్ట గ్రామానికి చెందిన సంగు జయరామిరెడ్డి, మాధవ ఆచారి, కూరగాయల లోకేష్, ఓలా మద్దయ్య, బాల స్వామి, భూషన్న, శేషు, దూదేకుల కాశీమ్, రాజేశ్వరి, రమాదేవితో పాటు మరో 90 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. అదేవిధంగా పట్టణంలోని బేగరిపేట కాలనీకి చెందిన ఎల్ల సుబ్బమ్మ, ఓబులమ్మ, మధు, ఈశ్వరమ్మ, మాధవి, మధుసూదన్ రావు, భారతి, సువార్తమ్మ, మాధవ కృష్ణయ్య, గోపి కృష్ణ, పుష్పలత, మస్తాన్నమ్మ, భరత్‌కుమార్‌తో పాటు 107 మంది టీడీపీని వీడి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం పాలన సాగిస్తున్నారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు అండగా ఉంటామని, పార్టీ విజయానికి అంకితభావంతో కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి బుగ్గన పిలుపునిచ్చారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, స్టేట్ గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి, కౌన్సిలర్ కోట్ల మధు, సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, చలపతిరెడ్డి, వెంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తకొట్టాలకు మూడు ట్యాంకర్ల నీరు



కొత్తకొట్టాలలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్న దృశ్యం

ప్యాపిలి: ఈ ఏడాది సరైన వర్షాలు లేక పోవడంతో పలు గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. దీంతో తాగునీటి ఎద్దడి నెలకొంది. మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తనున్నట్లు అధికారులు గత డిసెంబర్ లోనే ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి ముఖ్యంగా కొత్తకొట్టాల ప్రాంతానికి నీటి ఎద్దడికి గల కారణాలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొత్తకొట్టాలలో ఉన్న ఒక బోర్‌తో పాటు సమీపంలో ఉన్న మరో బోర్‌లో కూడా భూగర్భ జలాలు అడుగంటాయి. ఈ రెండు బోర్ల నుంచి కాలనీలో ఉన్న ఓహెచ్‌ఎస్‌ఆర్‌కు నీటిని సరఫరా చేస్తే తద్వార కాలనీకి నీటి సమస్యను పరిష్కరించవచ్చని అధికారులు సత్వర చర్యలు చేపట్టారు. అయితే ఈ పనులను స్థానికులు అడ్డుకోవడంతో తరచూ అంతరాయం ఏర్పడుతూ వచ్చింది. ఈలోగా వేసవి రావడంతో కాలనీలో నీటి ఎద్దడి తలెత్తింది. విషయం తెలుసుకున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సైతం జలదుర్గం గ్రామానికి ప్రతి రోజూ ఐదు ట్యాంకర్ల చొప్పున నీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆర్‌డబ్ల్యూఎస్‌ఏఈ రవి, సర్పంచ్ దస్తగిరి మార్చి 15 నుంచి జలదుర్గం గ్రామానికి ఐదు ట్యాంకర్ల నీటిని సరఫరా చేస్తున్నారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న కొత్తకొట్టాలకు మూడు ట్యాంకర్లు ఏర్పాటు చేశారు. ముందు చూపుతో నీటి ఎద్దడిని నివారించే ప్రయత్నం చేస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిపై బురద చల్లేందుకు కాలనీలోని ఓ వర్గం పథకం పన్నింది. ఈ మేరకు మంగళవారం కొత్తకొట్టాలలో ప్రచారం చేస్తున్న మంత్రి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డిని ఉద్దేశపూర్వకంగానే కొందరు నీటి ఎద్దడి గురించి ప్రశ్నించడం విమర్శలకు తావిస్తోంది. గత టీడీపీ హయాంలో తీవ్ర నీటి ఎద్దడి ఉన్నా నాటి పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదు.

ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకుకు నీటి సరఫరా

కొత్తకొట్టాలలో నెలకొన్న నీటి సమస్యపై ఎంపీడీఓ సాయి మనోహర్ బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్, సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. స్థానికంగా ఉన్న ఇబ్బందులను తొలగించుకుని అవసరమైతే పోలీసుల సాయం తీసుకుని వెంటనే ఓహెచ్‌ఎస్‌ఆర్‌కు బోర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం



ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

ప్యాపిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇచ్చారని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జలదుర్గం గ్రామంలో బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అమ్మ ఒడి, రైతు భరోసా, చేయూత, ఆసరా, జగనన్న చేదోడు వంటి పథకాలు అందాయన్నారు. మంత్రి బుగ్గన డోన్ నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి పరిష్కరించేందుకు రూ. 300 కోట్లతో వాటర్ గ్రిడ్ పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. త్వరలోనే ఈ పథకం ద్వారా అన్ని గ్రామాలకు ఇంటింటికీ సురక్షిత మంచినీరు సరఫరా అవుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

డోన్ : పార్టీలు, కులమతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించాలని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి ప్రజలను కోరారు. స్థానిక తారకరామనగర్ 27వ వార్డులో కౌన్సిలర్లు వెంకట్రాముడు, సుంకన్న ఆధ్వర్యంలో ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి గడపగడపకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా గడ్డుకాలంలోనూ సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టుపసాద్, పట్టణ అధ్యక్షుడు ఆర్‌ఈ రాజవర్దన్, కౌన్సిలర్లు ఆర్ట్ రమణ, కటిక వేణు, శరత్, మిట్టా ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మరోసారి పట్టం కట్టండి

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మరోమారు పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టు పసాద్ ప్రజలను కోరారు. స్థానిక నెహ్రూనగర్‌లో 26వ వార్డు ఇన్‌చార్జ్ పండు, నాయకులు వడ్డె రంగస్వామి, నాగేంద్ర, కోఆప్షన్ సభ్యులు కుమ్మరి రాజు తదితరులతో కలిసి ఆయన ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

మంత్రి బుగ్గనను విమర్శించే అర్హత టీడీపీకి లేదు



సమావేశంలో మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి

బేతంచెర్ల: ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా, ఆర్థిక మంత్రిగా సేవలందిస్తూ ఏపీ నుంచి ఢిల్లీ వరకు గుర్తింపు ఉన్న బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని విమర్శించే అర్హత టీడీపీ నాయకులకు లేదని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబుల్ రెడ్డి, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ముర్తుజావలీ తెలిపారు. బుధవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనకు అన్యాయం చేశారని దాయాది మాజీ ఎంపీటీసీ బుగ్గన ప్రభాకర్ రెడ్డి అర్థరహితమైన విమర్శలు చేయడం సబబు కాదన్నారు. టీడీపీ కండువా కప్పుకున్నంత మాత్రాన అసత్యారోపణలు చేయడం సమంజసం కాదన్నారు. స్వార్థ ప్రయోజనాలకు పార్టీ మారీ నిందలు మోపడం అన్యాయమని, ప్రజా సేవచేయాలంటే పదవులే ప్రామాణికం కాదని, పదవులు లేకుండా సేవ చేయవచ్చన్నారు. 2019 ఎన్నికలకు ముందు మాజీ ఎంపీటీసీ బుగ్గన ప్రభాకర్ రెడ్డి టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన క్రమంలో తిరుపతిలో మంత్రి బుగ్గన నగర పంచాయతీ చైర్మన్ పదవి ఇస్తామని బంధువుల సమక్షంలో హామీ ఇచ్చాడని బుగ్గన ప్రభాకర్ రెడ్డి చెప్పడం భావ్యం కాదన్నారు. అదే బంధువులతోనే మంత్రి బుగ్గన హామీ ఇచ్చినట్లు చెప్పించాలని సవాల్ విసిరారు. మద్దిలేటి స్వామి చైర్మన్ పదవి ఇస్తామంటే నాలుగేళ్లు కావాలని అడిగిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 1983లో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ప్రచారంలో తన తండ్రి రోషిరెడ్డి పాల్గొని మృతి చెందితే కనీసం కోట్ల కుటుంబ సభ్యులు పరామర్శించ లేదని, ప్రస్తుతం డోన్ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా పోటిచేస్తున్న కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి బుగ్గన కుటుంబం కార్యకర్తలను పట్టించుకోరని విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అని గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబుల్ రెడ్డి ప్రశ్నించారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తాత రావు బహదూర్ బీపీ శేషారెడ్డి 1956లోనే డోన్ ఎమ్మెల్యేగా సేవలందిస్తూ కోట్ల కుటుంబానికి రాజకీయాలు పరిచయం చేశారని బీసీ నాయకుడు గూని నాగరాజు గుర్తు చేశారు. ఇప్పటికైనా అసత్యారోపణలు మానుకోవాలని, లేని పక్షంలో ప్రజా వ్యతిరేకత చవిచూడాల్సి వస్తుందని టీడీపీ నాయకులను హెచ్చరించారు. కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీ, వైఎస్సార్‌సీపీ నాయకులు బుగ్గన చంద్రశేఖర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, చందురెడ్డి, తిరుమలేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా వేణుగోపాల్ గౌడ్





సహాయ కార్యదర్శి నాగరాజ గౌడ్



కోశాధికారి శ్రీనివాసులు

డోన్ టౌన్ : డోన్ బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా టీఈ వేణుగోపాల్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా కోశాధికారిగా వంగమూరి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి గా నాగరాజ్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం నామినేషన్ల ఉప సంహరణ గడువు ముగియడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైంది. ఉపాధ్యక్ష పదవికి ఈశ్వరయ్య, బద్దల వెంకటేష్, కార్యదర్శులుగా జబిఉల్లా, లక్ష్మిశెట్టి కృష్ణ ప్రసాద్ పోటీలో నిలిచారు. 30వ తేదీన ఓటింగ్ జరుగనుంది. ఏక గ్రీవంగా ఎన్నికైన వారికి తోటి న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు.

ఇద్దరు వలంటీర్లు రాజీనామా

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మండలంలో పనిచేస్తున్న ఇద్దరు గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు. గుళ్లదూర్తి సచివాలయ పరిధిలోని పాణ్యం మహేష్‌కుమార్, పట్టణంలోని ఐదవ గ్రామ సచివాలయ పరిధిలో పనిచేస్తున్న మీనాకుమారి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సయ్యదున్నీసాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఉన్నందున స్వచ్ఛందంగా రాజీనామా చేశామన్నారు. ఇకపై పార్టీ ప్రచార కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

సంక్షేమ సారథి జగనన్నకు అండగా నిలుద్దాం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఏపీఐడీసీ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, ఎమ్మెల్యే కాటసాని కోడలు మేధాశ్రీరెడ్డి, కుమార్తె ప్రణీతారెడ్డి

కోవెలకుంట్ల: ప్రజల కష్ట, నష్టాలను స్వయంగా తెలుసుకుని అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని మరెన్నో హామీలు అమలు చేసిన సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుద్దామని, మరోమారు సీఎం చేద్దామని ఏపీ ఐడీసీ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోడలు మేధాశ్రీరెడ్డి, కుమార్తె ప్రణీతారెడ్డి, సోదరి శివలక్ష్మమ్మ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం కోవెలకుంట్ల పట్టణ శివారులోని స్వామినగర్, ఇందిరమ్మ కాలనీల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ గోపిరెడ్డి వెంకటలక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ షాజహాన్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, బనగానపల్లె, కోవెలకుంట్ల ఎంపీటీసీలు శ్రీవాణి, బండెల స్నేహతో కలిసి వారు గడప గడపకూ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుల, మతాలు,పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందజేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసి నాడు- నేడు కార్యక్రమం ద్వారా వాటి రూపురేఖలు మార్చివేశారన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు, ఆంగ్లమాధ్యమాల్లో చదువుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కంపమల్ల, అమడాల సర్పంచ్‌లు లోకేశ్వరరెడ్డి, బాలమద్దిలేటి, నాయకులు చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, ప్రసాదరెడ్డి, గడ్డం వరప్రసాద రెడ్డి, గువ్వల రామకృష్ణారెడ్డి, శ్రీనివాసనాయక్, అక్బర్‌బాషా, సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, దేవరాజు, దశరథరామిరెడ్డి, నవీన్, ఓబులేసు, రఘు, బాలస్వామి, సుబ్బయ్య, మీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

‘వాసగిరి’ చేరిక లాంఛనమే..!

- నేడు సీఎం సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరనున్న లాయర్‌బాబు
- టీడీపీకి భారీ షాక్



లాయర్‌బాబు

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే దివంగత కర్రా సుబ్బారెడ్డి శిష్యుడు, సీనియర్ న్యాయవాది, రాజకీయంగా చక్రం తిప్పుతున్న వాసగిరి సాయికృష్ణమూర్తి(లాయర్‌బాబు) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక లాంఛనమే. గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టే నంద్యాల జిల్లా పర్యటనలో వాసగిరి సీఎం సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరనున్నారు. 1985 నుంచి మూడు పర్యాయాలు కోవెలకుంట్ల ఎమ్మెల్యేగా పనిచేసిన కర్రా సుబ్బారెడ్డికి వ్యక్తిగత న్యాయవాదిగా పనిచేశారు. కర్రా సుబ్బారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించి 1995లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొంది కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 2001లోనూ సాయికృష్ణమూర్తి సతీమణి వాసగిరి శోభారాణి విజయం సాధించారు. 2013లో సర్పంచ్ స్థానం ఎస్సీకి రిజర్వ్ కావడంతో ఆ సామాజిక వర్గానికి చెందిన ఓ యువతిని సర్పంచ్‌గా గెలిపించుకున్న ఆయన ఉపసర్పంచ్‌గా ఎన్నికయ్యారు. తల్లి వాసగిరి రత్నమ్మ పేరుతో సేవా ట్రస్టు ఏర్పాటు చేసి విద్య, వైద్య రంగాల్లో పేదలకు ఉచిత సేవలందిస్తున్నారు. అయితే 2019 ఎన్నికల్లో బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి తరుపున ప్రచారం నిర్వహించారు. ఆ ఎన్నికల్లో బీసీ ఓటమి పాలు కావడంతో అప్పటి నుంచి లాయర్‌బాబు ఆ పార్టీకి దూరంగా ఉంటున్నారు.

కర్రా చొరవతో వైఎస్సార్‌సీపీలోకి

దివంగత కర్రా సుబ్బారెడ్డి తనయుడు కర్రా హర్షవర్ధన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కీలక నేతగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తుండగా ఈయన సతీమణి కర్రా గిరిజ ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. న్యాయవాదిగా, రాజకీయంగా బలంగా ఉన్న లాయర్‌బాబును వైఎస్సార్‌సీపీలోకి తెస్తే పార్టీకి మరింత బలం చేకూరుతుందని భావించిన కర్రా చొరవ తీసుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కర్రా హర్షవర్ధన్‌రెడ్డి లాయర్‌బాబును కలిసి మద్దతు కోరారు. సానుకూలంగా స్పందించిన లాయర్‌బాబు గురువారం సీఎం సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకోనున్నారు. లాయర్‌బాబు చేరికతో కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో టీడీపీకి భారీ షాక్ తగిలినట్లే.

ప్రశాంతంగా ముగిసిన ‘పది’ పరీక్షలు

కోవెలకుంట్ల: 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ నెల 18వ తేదీన ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారం ముగిశాయి. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత, జిల్లా పరిషత్ బాలికోన్నత, సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో 566 మంది పరీక్షలకు హాజరయ్యారు. చివరి రోజు సోషియల్ పరీక్షతో పది పరీక్షలు ముగిశాయి. ఆయా పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపర్‌వైజర్లుగా నాగేశుడు, అరుణకుమారి, శివలక్ష్మి, డిపార్ట్‌మెంటల్ అధికారులుగా జానకిరెడ్డి, పాండురంగారెడ్డి, యాగంటప్ప వ్యవహరించారు.

బనగానపల్లె రూరల్ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజు సోషిల్ పరీక్ష జరిగింది. మండలంలో మొత్తం ఎనిమిది పరీక్ష కేంద్రాల్లో మొత్తం 1614 మంది విద్యార్థులు హాజరయ్యారు.

కొలిమిగుండ్ల: ఈనెల 18వ తేది నుంచి ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారం ముగిశాయి. మండల కేంద్రం కొలిమిగుండ్ల ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్, అంకిరెడ్డిపల్లె, తిమ్మనాయినపేట ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

డోన్ టౌన్ : ఈ నెల 18న ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు బుధవారం జరిగిన సోషల్ పరీక్షతో ప్రశాంతంగా ముగిశాయి. పట్టణంలో మొత్తం 9 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా 1735 మంది విద్యార్థులకు గాను 88 మంది చివరి రోజు గైర్హాజరయ్యారని అధికారులు తెలిపారు.

బిచ్చగాడిని హతమార్చిన మతిస్థిమితంలేని వ్యక్తి

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలోని నంద్యాల రహదారిలో ఉన్న నేల మఠం సమీపంలో సుమారు 55- 60 వయసున్న బిచ్చగాడిని బుధవారం తెలుగు రాజేష్ అనే మతిస్థిమితంలేని వ్యక్తి హతమార్చాడు. స్థానికుల సమాచారంతో ఎస్‌ఐ రామిరెడ్డి సంఘనా స్థలాన్ని పరిశీలించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. ఎస్‌ఐ వివరాల మేరకు నేలమఠం సమీపంలో భిక్షాటన చేసుకుంటూ అక్కడే ఓ వృద్ధుడు ఉంటున్నాడు. అయితే బనగానపల్లె పట్టణం తెలుగుపేటకు చెందిన రాజేష్ అనే వ్యక్తి మతిస్థిమితం లేక ఎక్కడపడితే అక్కడ ఉండేవాడు. ఈ క్రమంలో నేల మఠం వద్ద బిచ్చగాడితో కలిసి రాజేష్ మలవిసర్జనకు పక్కనే ఉన్న శ్మశానం వద్దకు వెళ్లారు. బిచ్చగాడు రాజేష్‌ను దుర్భాషలాడడంతో ఆవేశానికి గురయ్యాడు. బండరాయితో బిచ్చగాడి తల పై విచక్షణ రహితంగా రాజేష్ దాడి చేశాడు. దీంతో బిచ్చగాడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతిడిచేతిపై సి మాణిక్యమ్మ అనే పచ్చబొట్టు ఉన్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

80 మంది బైండోవర్

కొలిమిగుండ్ల: త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని 80 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు సీఐ గోపీనాథ్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఉమ్మాయిపల్లె, తోళ్లమడుగు, ఉమ్మాయిపల్లె తండా, కోర్నపల్లె, అబ్దులాపురం, బందార్లపల్లెకు చెందిన ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నాయకులను బైండోవర్ చేసి తహసీల్దార్ సునీతబాయి ఎదుట హాజరు పర్చామన్నారు. ఎన్నికల్లో అల్లర్లకు పాల్పడకుండా ఉండేందుకు ముందస్తుగా చర్యగా కేసులు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 250 మందిని బైండోవర్ చేశామన్నారు.

50 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక





ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన బందర్లపల్లె గ్రామస్తులు, ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన చిన్నబాబు

బనగానపల్లె : కొలిమిగుండ్ల మండలం బందర్లపల్లె గ్రామానికి చెందిన 50 టీడీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి బుధవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం వద్ద వారు వైఎస్సార్‌సీ కండువా కప్పుకున్నారు. మహేశ్వరరెడ్డి, గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గంగిరెడ్డి నాగిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఉయ్యాల మధుసూదన్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, శ్రీరాము, మంజుల, శ్రీనివాసులు, నూరుబాషా, మంజు, పెద్దిరాజు, శేఖర్ ,శివ, గురుదేవ, నాగరాజు, రామకృష్ణ, పెద్దదస్తగిరి, చిన్నదస్తగిరి, గడ్డం దస్తగిరి, చంద్ర, వెంకటరాముడు, భూమిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కార్తీక్ రెడ్డి, రాముడు, నాగేంద్ర, బాలశేఖర్, శంకరయ్య, ఈశ్వరయ్య, కిట్టు రఘురామ్, ఓబులేసు, సిద్దయ్య, కంబగిరి, సంజీవకుమార్, రమణ కిట్టయ్య, రాజేంద్ర వెంకటరాముడు, సురేంద్ర, శివ నాగార్జునతో పాటు మొత్తం 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పార్టీలు, కులాలు మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అందించడం జరిగిందన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధితో పాటు సీఎం వైఎస్ జగన్ పాలనపై ఆకర్షితులై చాలా మంది వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు రాజశేఖర్, సుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ చింతకుంట్ల మనోహర్, శీనప్ప, నాగసుబ్బరాయుడు, శివ తదితరులు పాల్గొన్నారు.

జనసేన నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరిక

బనగానపల్లె : పట్టణంలో టీడీపీ కూటమికి బిగ్‌షాక్ తగిలింది. ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ నిర్వహణ సభ్యులు చిన్నబాబు(గబ్బర్‌సింగ్) బుధవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన తనయుడు వైఎస్సార్‌సీపీ యువ నేత కాటసాని ఓబులరెడ్డిల సమక్షంలో జనసేన పార్టీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ జనసేన పార్టీని టీడీపీకి తాకట్టుపెట్టడం జరిగిందని, ఆ అవమానాన్ని భరించలేక చిన్నబాబు వైఎస్సార్‌సీపీలో చేరారన్నారు. సినీ అభిమానం వేరు, రాజకీయ అభిమానం వేరని చిన్నబాబు రాకతో రుజువైందన్నారు. చిన్నబాబుకు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అత్తార్‌జాహెద్‌హుస్సేన్, జిల్లా కార్యదర్శి పెద్దన్న, నాయకులు సుదర్శన్ రెడ్డి, షేక్షావలి, మొయిన్, కరీముల్లా, గౌస్‌పీరా తదితరులు పాల్గొన్నారు.